بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 01.03.2019 (Telugu)**

## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరుల సద్గుణముల ఆసక్తికర ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మూమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 01.03.2019 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి. బద్రి అనుచరుల సంఘటనల ప్రస్తావన కొనసాగుచున్నది. నేడు కూడ నేను కొందరి అనుచరుల గురించి ప్రస్తావింతును. మొదటి అనుచరులు హజ్రత్ ఖౌలా బిన్ అబి ఖౌలా. హజ్రత్ ఖౌలా (రజి) బదర్, ఉహద్ యుద్ధములతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వీరు హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ఖిలాఫత్ హయాంలో మృతి చెందిరి.

ప్రస్తావించబడనున్న రెండవ అనుచరుని పేరు హజ్రత్ రాఫి మిన్ అల్‌ముఅల్లా. హజ్రత్ రాఫి బిన్ అల్‌ముఅల్లా ఖజ్రజ్ తెగలోని బనూ హబీబ్ శాఖకు చెందినవారు. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ రాఫి మరియు హజ్రత్ సఫ్వాన్ బిన్ బైజా మధ్య సోదర బంధమును ఏర్పాటు చేసిరి. ఈ అనుచరులిద్దరు బదర్ యుద్ధములో పాల్గొనిరి. కొన్ని కథనముల ప్రకారము వీరిద్దరు బదర్ యుద్ధములో అమరులైరి.

ప్రస్తావించబడుచున్న మరో అనుచరుని పేరు హజ్రత్ జుష్షిమాలైన్ హుమైర్ బిన్ అబ్దె అమర్. వీరి అసలు పేరు ఉమైర్ కాగా ఉర్ఫ్ అబూ ముహమ్మద్. హజ్రత్ ఉమైర్ మక్కా నుండి ప్రస్థానము చేసి మదీనా వచ్చినప్పుడు హజ్రత్ సాద్ బిన్ ఖైసమా వద్ద నివాసముండిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని యజీద్ బిన్ హారిస్‌నకు సోదరులుగా చేసిరి. ఈ అనుచరులిద్దరు బదర్ యుద్ధములో అమరులైరి. అమరులైనప్పుడు వీరి వయసు 30 సంవత్సరములు.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ రాఫి బిన్ యజీద్. హజ్రత్ రాఫి బిన్ యజీద్ అన్సార్‌లోని ఔస్ తెగకు చెందిన బనూ జహూర్ బిన్ అబ్దిల్ అష్హల్ శాఖకు చెందినవారు. హజ్రత్ రాఫి తల్లి అఖ్రబ్ బిన్తె మఆజ్ ప్రఖ్యాత అనుచరులు హజ్రత్ సాద్ బిన్ మఆజ్ సోదరి. హజ్రత్ రాఫికు ఇద్దరు కుమారులుండిరి. ఒకరు ఉసైద్ మరొకరు అబ్దుర్రహ్మాన్. హజ్రత్ రాఫి బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. వీరు ఉహద్ యుద్ధములో అమరులైరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ జక్వాన్ బిన్ అబ్దె ఖైస్. హజ్రత్ జక్వాన్ అన్సార్‌లోని ఖజ్రజ్ తెగకు చెందిన బనూ జరీఖ్ శాఖకు చెందినవారు. వీరు బైఅతె అఖ్బ ఊలా, సానియా రెండింటిలో పాల్గొనిరి. వీరి గురించి తెలిసిన ముఖ్యమైన విషయమేమనగా వీరు మదీనా నుండి ప్రస్థానము చేసి ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు అనగా మక్కాకు చేరుకొనిరి. వీరిని అన్సారి ముహాజిర్ అనేవారు. వీరు బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో అమరులైరి. సుహైల్ బిన్ అబీ సాలిహ్ ఇట్లు తెలిపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ కొరకు బయలు దేరినప్పుడు ఒక ప్రాంతమును చూపుచు ఇటు ఎవరు వెళుతారు? అని అనుచరులను అడిగిరి. బనీ జరీఖ్‌లోని ఒక అనుచరుడు హజ్రత్ జక్వాన్ బిన్ అబ్దె ఖైస్ నిలబడి ఓ దైవ ప్రవక్తా! నేను వెళతానని చెప్పెను. నువ్వెవరు? అని ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. నేను జక్వాన్ బిన్ అబ్దె ఖైస్ అని హజ్రత్ జక్వాన్ సమాధానమిచ్చిరి. కూర్చోవలెనని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ఈ విషయమును వారు మూడు సార్లు చెప్పిరి. అనంతరం వారిట్లనిరి. ఫలానా ఫలానా ప్రాంతమునకు వెళ్ళుము. ఓ రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నిశ్చయముగా నేనే వెళతానని హజ్రత్ జక్వాన్ బిన్ అబ్దె ఖైస్ వేడుకొనిరి. రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. రేపు స్వర్గములోని తోటలో నడుచుచున్న వ్యక్తిని చూడదలచినవారు ఇతన్ని చూడవచ్చును. అనంతరం హజ్రత్ జక్వాన్ తమ కుటుంబ సభ్యులకు వీడ్కోలు పలికి వెళ్లిపోయిరి. మీరు మమ్ములను వీడి వెళ్లిపోవుచున్నారా? అని వారి భార్య, పిల్లలు వారితో అనగా వారి నుండి తమను తాము విడిపించుకొని కొంచెం దూరం జరిగి వారి వైపు చూచుచు ఇట్లనిరి.

ఇక ప్రళయ దినమున భేటి కాగలము. అనంతరం ఉహద్ యుద్ధములోనే వారు అమరులైరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని హజ్రత్ ఖవ్వాద్ బిన్ జుబైర్ అన్సారి. హజ్రత్ ఖవ్వాద్ బిన్ జుబైర్ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ సోదరులు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధము సందర్భమున రెండు పరవ్తముల మధ్య ఒక సందులో 50 మంది విల్లుకారులను నియమించిరి. హజ్రత్ ఖవ్వాద్ పొడుగ్గా లేదా పొట్టిగా లేక మధ్య మధ్య వుండిరి. వీరు హిజ్రి 40వ సం॥లో 74 సం॥ల వయసులో మృతి చెందిరి. హజ్రత్ ఖవ్వాద్ కూడ రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి బదర్ యుద్ధము కొరకు బయలు దేరిరి. కాని మార్గమధ్యలో ఒక రాయి కోణ తగిలి గాయపడిరి. కనుక రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని తిరిగి మదీనాకు పంపించిరి. యుద్ధము తర్వాత వారికి రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధములో వచ్చిన సామాగ్రిలో భాగము, ప్రతిఫలములో చేర్చిరి. అనగా వారు బదర్ యుద్ధములో పాల్గొన్న వారితో సమానంగా పరిగణించబడిరి. వారు ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి.

హజ్రత్ ఖవ్వాద్ ఇట్లనిరి. నేనొకసారి అనారోగ్యానికి గురి కాగా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను పరామర్శించిరి. నాకు స్వస్థత లభించిన తర్వాత వారిట్లనిరి. ఓ ఖవ్వాద్! నీకు ఆరోగ్యము లభించినది. నీవు అల్లాహ్ తఆలాతో చేసిన వాగ్దానమును పూర్తి చేయుము. నేను అల్లాహ్ తఆలాతో ఎలాంటి వాగ్దానము చేయలేదని తెలిపితిని. వారిట్లనిరి. ఒక వ్యక్తి అనారోగ్యానికి గురైనప్పుడు అల్లాహ్ తఆలాతో తప్పక ఒక ఒప్పు లేదా సంకల్పము చేయును. అనగా ఓ అల్లాహ్! నీవు నాకు ఆరోగ్యము ప్రసాదించినచో నేను ఫలానా ఫలానా పనులు చేయుదను. కావున అల్లాహ్ తఆలాతో చేసిన వాగ్దానమును పూర్తి చేయుము. అనగా నీవు భావించిన విషయమును పూర్తి చేయుము. హుజూరె అన్వర్ ఇట్లనిరి. మనమందరము ఈ విషయమును గమనించవలసిన అవసరమున్నది.

ఖందక్ యుద్ధము సందర్భమున ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ ఖురైజ తిరుగుబాటుదనము గురించి సచామారము లభించగానే వారి వైపు ఒక బృందమును పంపిరి. ఇందులో హజ్రత్ ఖవ్వాద్ బిన్ జుబైర్ కూడ యుండిరి. మరో కథనములో ఇట్లు గలదు. హజ్రత్ ఖవ్వాద్‌ను రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అశ్వముపై బనూ ఖురైజ వైపు పంపిరి. ఆ అశ్వము పేరు జనాహ్ యుండెను.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ రబీఅ బిన్ అఖ్సమ్. వీరి ఉర్ఫ్ అబూ యజీద్. హజ్రత్ రబీఅ పొట్టిగా, సన్నటి శరీర దారుఢ్యం కలిగి యుండిరి. వారు ముహాజిర్ అనుచరులలో పరిగణించబడేవారు. బదర్ యుద్ధములో పాల్గొన్నప్పుడు వారి వయసు 30 సం॥లుండెను. బదర్ యుద్ధముతో పాటు వారు ఉహద్ యుద్ధము, ఖందక్, హుదైబియా ఒప్పందము, ఖైబర్ యుద్ధములో వీరు పాల్గొనిరి. వారు ఖైబర్ యుద్ధములోనే అమరులైరి. వారు 37 సం॥ల వయసులోనే అమరులైరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ రఫా బిన్ అమర్ అల్‌జహ్నీ. హజ్రత్ రఫా బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. వీరు అన్సార్ తెగలోని బనూ నజ్జార్‌నకు ప్రతిపక్షముగా యుండిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ జైద్ బిన్ వదీఅ. హజ్రత్ జైద్ అన్సార్‌లోని ఖజ్రజ్ తెగకు చెందినవారు. వీరు బైఅతె అఖ్బా, బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములోనే వారు అమరులైరి.

మరో అనుచరుని పేరు హజ్రత్ రబీ బిన్ రాఫి అన్సారి. వారు బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ జైద్ బిన్ ముజయ్యన్. వీరు ఖజ్రజ్ తెగకు చెందినవారు. హజ్రత్ జైద్ బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. మదీనా ప్రస్థానము సమయమున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జైద్, హజ్రత్ ముసత్తహ్ బిన్ అసాస మధ్య సోదరభావము ఏర్పాటు చేసిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ అయాజ్ బిన్ జహీర్. వీరు ఎబిసీనియా వైపు రెండవ సారి ప్రస్థానము చేసినవారిలో పాల్గొనిరి. అక్కడి నుండి తిరిగి వచ్చిన తర్వాత మదీనా వలసపోయిరి. హజ్రత్ కుల్సూమ్ బిన్ అల్‌హదమ్ వద్ద నివాసముండిరి. వీరు బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములతో పాటు అన్ని యుద్ధములలో పాల్గొనిరి. హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ హయాంలో హిజ్రి 30వ సం॥లో వీరు మదీనాలో మృతి చెందిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ రఫా బిన్ అమర్ అన్సారి. వీరు 70 మంది అనుచరులతో కలిసి బైఅతె అఖ్బ సానియాలో పాల్గొనిరి. వీరు బదర్, ఉహద్‌లో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో వారు అమరులైరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మరో అనుచరుని పేరు హజ్రత్ జియాద్ బిన్ అమర్. వీరు అన్సార్‌నకు ప్రతిపక్షముగా యుండిరి. వీరు బదర్ యుద్ధములో పాల్గొనిరి. వీరు బనూ సాయిదహ్ బిన్ కాబ్ తెగకు చెందినవారు.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ సాలిమ్ బిన్ ఉమైర్ బిన్ సాబిత్. వీరు అన్సార్‌లోని బనూ అమర్ బిన్ ఔఫ్ తెగకు చెందినవారు. వీరు బదర్, ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. తబూక్ యుద్ధములో పాల్గొనుటకు పోవాలని భావించినా వాహనము లేని ఏడుగురిలో వీరొకరు. యుద్ధములో పాల్గొనుటకు ఈ అనుచరులు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వాహనము అడిగిరి. అప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మిమ్మలను పంపుటకు నా వద్ద ఎలాంటి వాహనము లేదు. వారు కన్నీటి పర్యంతమై తిరిగి వెళ్లి పోయిరి. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ ఇట్లనిరి.

وَّلَا عَلَى الَّذِيْنَ اِذَا مَاۤ اَتَوْكَ لِتَحْمِلَهُمْ قُلْتَ لَاۤ اَجِدُ مَاۤ اَحْمِلُكُمْ عَلَيْهِ
تَوَلَّوْا وَّاَعْيُنُهُمْ تَفِيْضُ مِنَ الدَّمْعِ حَزَنًا اَلَّا يَجِدُوْا مَا يُنْفِقُوْنَ۔

(అత్తౌబహ్:92) అనగా యుద్ధములో పాల్గొనుటకు ఏదేని వాహనముపై ఎక్కించుకొమ్మని నిన్ను అడుగుచు నీ వద్దకు వచ్చు వారిది కూడ తప్పులేదు. సమాధానముగా వారితో నీవు ఇట్లందువు. మమ్మలను ఎక్కించుకొనుటకు నా వద్ద ఏమియును లేదు. ఇది విని అల్లాహ్ మార్గములో ఖర్చు చేయుటకు వారి వద్ద ఏమియును లేదని వారు శోకించుచు, వారి కనుల వెంట కన్నీరు కారు చుండగా, వారు తిరిగి పోవుదురు.

ఈ సూక్తిలో ప్రస్తావించబడిన వారిలో సాలిమ్ బిన్ ఉమైర్, సాలబ బిన్ జైద్ కూడ యుండిరి. ఈ సూక్తిని విశ్లేషించుచు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజి ఇట్లనిరి. ఈ ఏడుగురు ముస్లిములు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద నుండి వెళ్లిపోయిన తర్వాత హజ్రత్ ఉస్మాన్ మూడు ఒంటెలు ఇచ్చిరి. ఇంకా నాలుగు ఇతర ముస్లిములు ఇచ్చిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి ఒక్కరికి ఒక్కొక్క ఒంటె ప్రసాదించిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లనిరి. పేద ముస్లిములను ధనిక ముస్లిములతో పోచ్చుటు పవిత్ర ఖుర్ఆన్ ఈ సంఘటనను ప్రస్తావించెను. ధనికులైనను ప్రయాణము చేయుటకు అన్ని సౌకర్యములున్నను కొందరు అసత్య సాకులు అన్వేషించేవారు. హజ్రత్ అబూమూసా ఈ పేదలకు నాయకుడిగా యుండిరి. అప్పుడు మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఏమి అడిగిరని వారిని ప్రశ్నించగా వారిట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా మేము ఒంటెలను అడగలేదు. మేము అశ్వములను అడగలేదు. మాకు పాదరక్షలు లేవు. ఇంత దూరపు ప్రయాణము పాదరక్షలు లేకుండా చేయలేమని మాత్రమే మేము వేడుకొంటిమి. మాకు చెప్పులు లభించినచో మేము మా సోదరులతో పాటు పరుగెత్తుకుంటూ యుద్ధములో పాల్గొనుటకు అక్కడికి చేరోగలము. ఇంతటి కడుబీదతనములో కూడ ఇంతటి ఉత్సాహముండెను. హజ్రత్ సాలిమ్ బిన్ ఉమైర్ హజ్రత్ ముఆవియా కాలము వరకు జీవించిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ సురాఖ బిన్ కాబ్. వీరు బనూ నజ్జార్ తెగకు చెందినవారు. వీరి తల్లి పేరు ఉమైరహ్ బిన్తె నూమాన్. వీరు బదర్, ఉహద్, ఖందక్ యుద్ధముతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హజ్రత్ సురాఖ యమామ యుద్ధములో పాల్గొనిరి.

మరో అనుచరుని పేరు హజ్రత్ సాయిబ్ బిన్ మజ్‌వూన్. వీరు హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ సోదరులు. వీరు ఎబిసీనియా వైపు ప్రస్థానము చేసిన మొదటి వలసదారులలో పాల్గొనిరి. వీరు బదర్ యుద్ధములో పాల్గొనిరి. హజ్రత్ సాయిబ్ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి వ్యాపారము చేయు సత్కారము కూడ పొందిరి.

సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఈ సంఘటన ఇట్లు నమోదుచేయబడినది. సాయిబ్ ఒక అనుచరులు. వారు ఇస్లాం స్వీకరించినప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందట కొందరు వ్యక్తులు వారిని ప్రశంసించిరి. అప్పుడు వారిట్లనిరి. మీ అందరి కంటే ఎక్కువ ఇతని గురించి నాకు తెలుసు. అప్పుడు సాయిబ్ ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! నా తల్లిదండ్రులు మీ కొరకు త్యాగమగుదురు గాక! మీతో ఒకసారి వ్యాపారములో నేను కూడ పాలుపంచుకున్నాను. మీరు ఎల్లప్పుడు నిజాయితిగా వ్యవహరించిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ ఆసిమ్ బిన్ ఖైస్. వీరు అన్సార్‌లోని సాలబ బిన్ అమర్ వర్గమునకు చెందినవారు. బదర్, ఉహద్ యుద్ధములలో వీరు పాల్గొనిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ తుఫైల్ బిన్ నూమాన్. వీరు అన్సార్‌లోని ఖజ్రజ్ వర్గమునకు చెందినవారు. వీరు బైఅతె అఖ్బ, బదర్, ఖందక్ యుద్ధములలో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో వీరికి 13 గాయాలైనవి. ఖందక్ యుద్ధములో వీరు అమరులైరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ జహాక్ బిన్ అబ్దె అమర్. వీరు దీనార్ బిన్ నజ్జార్ వర్గమునకు చెందినవారు. వీరి తండ్రి పేరు అబ్దె అమర్, తల్లి పేరు సమీరహ్ బిన్తె ఖైస్. బదర్, ఉహద్ యుద్ధములో వీరు పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో వీరు అమరులైరి. వీరి సోదరుడు అత్బ బిన్ అబ్దె అమర్ కూడ బీరె మవూన సంఘటనలో అమరులైరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ ఖల్లాద్ బిన్ సువైద్ అన్సారి. వీరు ఖజ్రజ్‌లోని బనూ హారిస్ శాఖకు చెందిన వారు. బైఅతె అఖ్బ, బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములో పాల్గొనిరి. బనూ ఖురైజ యుద్ధము సందర్భమున వారిపై ఒక యూదురాలైన స్త్రీ పెద్ద రాయి పడవేసినందున వారి తల పగిలిపోయి వారు అమరులైరి. అప్పుడు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఖల్లాద్‌కు ఇద్దరి అమరులకు సమానంగా ప్రతిఫలము లభించును. వీరికి ఇద్దరి అమరులకు సమానంగా ప్రతిఫలము ఎందుకు లభించును? అని ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుచరులు అడగగా వారిట్లనిరి. ఎందుకనగా వీరిని అహ్లె కితాబ్ (గ్రంధముగల వారు) హత్య చేసిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ ఔస్ బిన్ ఖౌలా అన్సారి. వీరు అన్సార్‌లోని ఖజ్రజ్ తెగకు చెందిన బనూ సాలిమ్ బిన్ ఘనమ్ బిన్ ఔఫ్ వర్గమునకు చెందినవారు. వీరు బదర్, ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వీరిని సంపూర్ణులలో పరిగణించేవారు. అరబ్బీ వ్రాయగల, విల్లు విసిరే సామర్థ్యము గల, ఈత ప్రతిభ కలిగిన వ్యక్తిని మూర్ఖత్వ కాలములో, ఇస్లాం ఆరంభ కాలములో సంపూర్ణుడు అని భావించేవారు.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్నానము చేయించుట, సమాధిలో దింపుటలో హజ్రత్ ఔస్ బిన్ ఖౌలా భాగస్వాములైరి. వీరు నీళ్ళ కుండ తమ చేతులతో ఎత్తుకొచ్చేవారు. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ ఇట్లనిరి. హజ్రత్ అలీ, హజ్రత్ ఫజల్ బిన్ అబ్బాస్, వారి సోదరుడు, ఖసమ్, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వతంత్రత కల్పించిన బానిస షక్రాన్, హజ్రత్ ఔస్ బిన్ ఖౌలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పార్థివ దేహమును సమాధిలో దింపుటకు సమాధిలో దిగిరి.

హజ్రత్ ఔస్ బిన్ ఖౌలా ఇట్లు ఉల్లేఖించిరి. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు హాజరు కాగా వారిట్లనిరి. ఓ ఔస్! అల్లాహ్ తఆలా కొరకు నిరాడంబరత, వినమ్రతను అవలంభించిన వ్యక్తి స్థాయి అంతస్థులను అల్లాహ్ తఆలా పెంచి వేయును. అహంకారానికి గురైన వ్యక్తిని అల్లాహ్ తఆలా అవమానపరచును. వీరు మదీనాలో హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ హయాంలో మృతి చెందిరి. అల్లాహ్ తఆలా ఈ అనుచరులందరి స్థాయి అంతస్థులను పెంచుగాక!

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.................................................................

.................................................................

.................................................................